శ్రీ రామచంద్ర మిషన్ ®

ECHOES
ఇండియా
న్యూస్ లెటర్



# 2015

## నూతన సంవత్సర సందేశం

> "ఎవరైనా మీరేమిటి అని ప్రశ్నిస్తే, "నేను అభ్యాసిని" అని చెప్పుకోవాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే అదే నా మెదడులోనూ, నా హృదయంలోనూ చాలా ప్రధానమైనది కాబట్టి. ప్రతీ క్షణమూ "నేను అభ్యాసీ" అనేది శాశ్వతంగా మన హృదయంలో ముద్రపడిపోవాలి. అదెంతగా ముద్రపడిపోవాలంటే, ఒక్క క్షణం కూడా ప్రేమతో కూడిన వారి స్మరణ జరగకుండా ఉండకూడదు. క్షణం వ్యర్థమైనా బాధపడాలి. లేకపోతే సంవత్సరాలు సంవత్సరాలు గడిచిపోతాయి, అస్తిత్వం అలా తేలిపోతూ ఉంటుంది – నదులు ఎడారుల్లో ఆవిరైపోయినట్లుగా, మన అస్తిత్వం కూడా ఈ కాలాతీతమైన కాలమహాసముద్రంలో అదృశ్యమైపోతుంది. "
>
> — కమలేష్. డి. పటేల్ , జనవరి 1, 2015 మణపాక్కం

## మణపాక్కం సమాచారాలు

### అక్టోబర్ 2014

అక్టోబర్ 1వ తేది బుధవారం రోజు మాస్టర్ తమ చక్రాల కుర్చీలో బయటకు వచ్చి, రెండవ తేదిన ప్రారంభమయ్యే 5 రోజుల చైనీస్ సెమినార్ కు వచ్చిన సుమారు ఇరవై మంది కొత్త అభ్యాసులను కలిశారు. 4వ తేది సాయంత్రం 6 గంటలకు కాటేజి ప్రవేశద్వారం వద్ద సమావేశమైన చైనా మరియు దక్షిణాఫ్రికా అభ్యాసులతో మాస్టర్ సుమారు ఒక గంట సేపు కూర్చున్నారు. అనువాదం చేస్తున్న ఒక అభ్యాసి సహాయంతో వారితో సంభాషించగలిగారు. ఒక అభ్యాసి చైనా సంప్రదాయ శైలిలో రెండు పాటలు ఫ్లూట్‌తో వాయించగా, మాస్టర్ మరియు అక్కడున్న ప్రతీ ఒక్కరు ఆనందించారు. ఈ సెషన్ తరువాత ఆయన చాలా అలసిపోయి నేరుగా పడక గదిలోకెళ్ళారు.

### ఆస్ట్రేలియన్ సెమినార్

ఐదవ తేదిన బ్రిస్బేన్లో జరుగుతున్న ఆస్ట్రేలియన్ సెమినార్ లో ప్రత్యక్ష వీడియో ప్రసారం జరుగుతున్న సందర్భంలో, మాస్టర్ గారు భౌతికంగా బాధపడుతున్నప్పటికీ తమ బాధ్యతలను సంతోషంగా స్వీకరించి నిర్వర్తినీచగలుగుతున్నారని, అలా చేయడంలో తమ చుట్టూ వున్నవారందరికీ ఆనందానుభూతిని, ఆధ్యాత్మిక ప్రగతిని అందిస్తున్నారని కమలేష్ భాయ్ చెప్పారు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఆశ్రమంలో తమదగ్గరున్నవారికి మరియు దూరంగా వున్నవారందరికీ ఆధ్యాత్మిక సేవలందించడం గురించే ఆయనెప్పుడూ ఆలోచిస్తుంటారు. ఆయనకు చేసే కొన్ని చికిత్సలు ఇన్ఫెక్షన్స్ కు దారిదీసి ఆయనను గాయాలపాలు చేసాయి. దాని





వలన ఆయన అభ్యాసులను కలువలేకపోతున్నారు. కాబట్టి ఆ చికిత్సలను మాస్టర్ నిలిపివేయమన్నారని కమలేష్ భాయ్ చెప్పినప్పుడు అభ్యాసులు తీవ్రంగా చలించారు.

ఆనందంగా ధ్యానించు', అనే అంశం పై బ్రిస్బేన్లో జరుగుతున్న జాతీయ సమావేశానికి సుమారు వంద మంది అభ్యాసులు, ముప్పై మంది పిల్లలు సమావేశమయ్యారు.

## చైనీస్ సెమినార్

ఉదయం సుమారు 11 గంటలకు మాస్టర్ కాటేజి బయటకు వచ్చి, చైనా అభ్యాసులతో కలిసి ఒక గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అక్టోబర్ 6, సోమవారం చైనీస్ సెమినార్ చివరి రోజున, కమలేష్ భాయ్ ముగింపు సత్సంగాన్ని నిర్వహించారు.

అక్టోబర్ రెండవవారంలో మాస్టర్ గారి దినచర్య కొంచెం మారింది. ఉదయం 9.30 కు, కొన్నిసార్లు 10 గంటలకు, అలా చాలా ఆలస్యంగా



నిద్రలేచేవారు, ఫలహారం చేసి కొంతసమయం వార్తలు వింటూ గడిపేవారు. రెండు రోజులు ఆయన బయటికివచ్చి ఎండలో కూర్చునేవారు. తరువాత విశ్రాంతి తీసుకొని, మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో నిద్రలేచి భోంచేసేవారు. మధ్యాహ్నం వేళ టి.వి. చూడడం లేదా పుస్తకం చదువుతుంటే వినడం అయ్యాక సాయంత్రం బయటకు వచ్చేవారు. మాస్టర్ ఎక్కువ సమయం నిశ్శబ్దంగా వుంటూ, అభ్యాసులను కలిసినప్పుడు కూడా వారిని కేవలం దీవించేవారు.

అక్టోబర్ 7వ తేది మంగళవారం ఒమెగా స్కూల్ నుండి ఒకమ్మాయి వచ్చి పియానో వాయించింది. తను ఇంతకుముందు కూడా మాస్టర్ వద్ద పియానో వాయించింది. మాస్టర్ మౌనంగా వింటూ కూర్చున్నారు.

**U.S. సెమినార్ లో వీడియో కాన్ఫరెన్స్:** అక్టోబర్ 11వ తేదిన, కమలేష్ భాయి U.S. సెమినార్లో పాల్గొన్న అభ్యాసులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం గురించి మాస్టర్తో మామూలుగా అన్నారు – అభ్యాసులతో మాట్లాడుతారా అని కమలేష్ భాయి మాస్టర్ను అడుగగా, "ఎందుకు మాట్లాడను?" అని ఆయన అన్నారు. ఈ విషయాన్ని రహస్యంగా వుంచి అందరిని ఆశ్చర్య పరుద్దామని కమలేష్ ప్రతిఒక్కరితో చెప్పారు. ఆ రాత్రి భోజనాలయ్యాక మాస్టర్ ఉపన్యసించారు. మోలెనా, మన్రో, సాన్ జోస్, టెక్సాస్ మొదలగు పెద్ద సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసులను తమ టి.వి. తెరపై చూడగలిగారు. మాస్టర్ 20–30 నిమిషాల పాటు ఉపన్యసించారు. USA అంతటా విస్తరించి వున్న ఇంతమంది అభ్యాసులతో మాట్లాడినందుకు ఆయన సంతోషించినట్లు కనిపించారు.

US అంతటా ఆరు ప్రదేశాలలో, అక్టోబర్ 10–12 వారాంతంలో 'ప్రేమించే హృదయాన్నితీర్చిదిద్దుట' అను అంశం మీద జాతీయ స్థాయిలో సెమినార్ నిర్వహించుటకు అభ్యాసులు సమావేశమయ్యారు. మాస్టర్ తమ ఉపన్యాసంలో మనమిప్పుడు మన హృదయాలను ఉపయోగించుకునేంతగా పరిణితి చెందామని అర్థం చేసుకోవాలని ప్రతీఒక్కరిని అర్థించారు."హృదయాన్ని ఎలా ఉపయోగించాలి? దానికి గల ఏకైక మార్గం ప్రేమించడమే". మనం హృదయాన్ని ఉపయోగించినప్పుడు తప్పు చేయమని, దానినుపయోగించుటకు భయపడకూడదని, అదేమంత శ్రమతో కూడినది కాదని ఆయన చెప్పారు. హృదయం లేకుండా ఆధ్యాత్మిక జీవితమే లేదు.

**అక్టోబర్ 22–23: దీపావళి పండుగ:** 22వ తేదీన కమలేష్ భాయి సత్సంగం నిర్వహించారు. తరువాత మాస్టర్ బయటకొచ్చారు, కానీ ధ్యానమందిరానికి వెళ్ళలేక పోతున్నందుకు వారు చాలా బాధపడ్డారు. ఉదయం నుండి మాస్టర్ గారి క్షణకాల దర్శనం కోసం వేచివున్న కొంతమంది అభ్యాసులను మధ్యాహ్నం కలిశారు.

సాయంత్రం మాస్టర్ గోల్ఫ్కార్లో ఆశ్రమాన్ని చుట్టి వచ్చారు. హెచ్చు సంఖ్యలో ఉన్న అభ్యాసీలు, వారిని చూడడానికి నెట్టుకుంటూ ఉండడంతో, పరిస్థితిని అదుపులోకి తేవడం సెక్యూరిటీ వాలంటీర్లకు చాలా కష్టమైంది. అయినప్పటికీ మాస్టర్ చాలామంది అభ్యాసులను

కలిసారు. కేవలం ఆయనను చూడడానికే వచ్చినవారు చాలామంది వున్నారని, తాను మళ్ళీ బయటకి వెళ్ళాలనుకుంటున్నానని వారు ప్రతీఒక్కరితో చెప్పారు. గురువారం నాడు, ఆయన బయటకు వెళ్ళలేకపోయినప్పటికీ, కాటేజిలో అభ్యాసులను కలిసే వీలు కల్పించారు. కాటేజి లోపల జ్యోతులు వెలిగించారు, అలాగే ప్రతీఒక్కరి హృదయ కాంతులతో పండుగ అనుభూతి నెలకొంది.

**అక్టోబర్ 24, శుక్రవారం:** గుజరాత్ నుండి వచ్చిన కొందరు సోదరీమణులు, ధ్యానమందిరంలో 'గార్బా' సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. దీన్ని మాస్టర్ గారు తన గదిలో సిసి కెమేరా ద్వారా వీక్షించారు. నృత్యం ప్రదర్శించిన సోదరీమణులు, పిల్లలు మాస్టర్‌గారిని కలవడానికి కాటేజికి వచ్చారు. ఆయన అందరితో ముచ్చటించి, పాల్గొన్నవారందరికీ బహుమతుల్ని అందిస్తూ, "ఈ బహుమతులు చాలా అమూల్యమైనవి, వీటిని ఎవరికీ ఇచ్చివేయకండి." అన్నారు. అందుకు వారు స్పందిస్తూ "మాస్టర్, మీరే మాకు అమూల్యమైన వారు, మీరు మాకిచ్చేవన్నీ కూడా మాకు అత్యంత అమూల్యమైనవి." అన్నారు.

**అక్టోబర్ 26, ఆదివారం: మాస్టర్ గారు అభ్యాసులను ఉద్దేశించి ప్రసంగించుట:** US సెమినార్‌లో ప్రత్యక్ష వీడియో లింక్ ద్వారా చాలా మంది అభ్యాసీలను ఉద్దేశించి ప్రసంగించినందుకు మాస్టర్‌గారు ఎంతో సంతోషించారు. 'ఇలాంటివి మరిన్ని చేస్తే బాగుంటుంది', అన్నారు. ఆ మరుసటి రోజే సో. కమలేష్‌గారు, మాస్టర్‌గారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభ్యాసులందరినీ ఉద్దేశించి లైవ్ వెబ్‌కాస్ట్ ద్వారా ప్రసంగిస్తారని ప్రకటించి, అందుకు కావల్సిన ఏర్పాట్లు చేసారు.

మరుసటి రోజు ఉదయం మాస్టర్‌గారు తొందరగానే తయారయ్యారు. అల్పాహారానికి ముందు "నేను అభ్యాసీలందర్నీ ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది, కానీ ఏం మాట్లాడతానో నాకు ఇంకా తెలియదు, కానీ ఏదో ఒకటి వస్తుంది" అని పైకి చూపిస్తూ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆశ్రమాలనుండి, వివిధ కేంద్రాలనుండి, ఇళ్ళనుండి కనెక్ట్‌అయ్యి ఎదురుచూస్తున్న అభ్యాసులందరినీ ఉద్దేశించి మాస్టర్‌గారు సుమారు 50 నిమిషములసేపు ప్రసంగించారు. అనంతరం అందరూ మాస్టర్‌గారి ముఖంలో సంతృప్తిని స్పష్టంగా గమనించారు. ఇటువంటి పెద్ద సమూహంతో ఆయన మాట్లాడి కొన్ని నెలలయ్యింది. ప్రసంగం అనంతరం ఆయన ఒక గంట సేపు బయట కూర్చున్నారు. కార్యక్రమం అయిన వెంటనే అభ్యాసుల అనుభూతులు, మాస్టర్‌గారి ప్రసంగము వారిపై ఎలాంటి ప్రభావాన్ని చూపించినదీ అనే అంశములో పెద్ద సంఖ్యలో ఈమెయిల్ సందేశాలు వచ్చాయని విని మాస్టర్‌గారు ఎంతో సంతోషించారు.

**అక్టోబర్ 27, సోమవారం: మాస్టర్ గారి వ్యాహ్యాళి:** కొంతకాలంగా వేచి ఉన్న ఒక అభ్యాసి ఇంటి గృహప్రవేశం చేయాలని మాస్టర్ గారు అకస్మాత్తుగా నిర్ణయించుకుని, తన గోల్ఫ్‌కార్ట్‌లో బయల్దేరి వెళ్ళారు. అక్కడ ప్రసాదాన్ని నివేదించి, ఇల్లంతా తిరిగి చూసి, వంటింట్లోకి వచ్చి పాలు కాచబడే ప్రదేశంలో ఉన్న పొయ్యిని వెలిగించారు. తర్వాత హాల్లో కూర్చుండగా కొంతమంది పిల్లలు కర్ణాటిక్ సంగీతంలో కొన్ని పాటలు పాడారు. తర్వాత ఆయన కాటేజీకి తిరిగివచ్చారు.

బుధవారం 29వ తారీకున మాస్టర్‌గారు కొద్దిసేపు సత్సంగాన్ని నిర్వహించి, ఒక వివాహాన్ని జరిపించారు. చాలారోజుల తర్వాత కాటేజిలో వివాహం జరగటం కన్నులవిందుగా ఉంది. గ్రూప్ ఫోటోలు, అవీ తీసుకోవటంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది.

అక్టోబర్ 31వ తారీకున మాస్టర్ గారి ఆరోగ్యం కొద్దిగా సన్నగిల్లింది. కొన్ని ఆరోగ్య పరమైన పరీక్షలు నిర్వహించారు. ఆ రాత్రి ఆయనతో ఉండటానికి సోదరులు కృష్ణ వచ్చారు.

## నవంబర్ 2014

### మాస్టర్ గారి ఆరోగ్యం

నవంబర్ మొదట్లో మాస్టర్ గారికి ఇన్ఫెక్షన్ వచ్చిందని తీర్మానించి, ఆంటీబయాటిక్స్ ఇవ్వటం మొదలుపెట్టారు. ఒకరోజు ఉదయం ఆఫీసురూముకు వస్తూ మాస్టర్ గారు ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అల్పాహారం చేసి, వార్తలు విన్నవెంటనే, ఆయన 'ప్రధాన మంత్రి'(భారత ప్రధానమంత్రుల మీద తీసిన ఒక టి.వి. కార్యక్రమం) చూడాలనుకున్నారు. ఆ తర్వాత కాసేపు బయట కూర్చున్నారు.

వెన్నునొప్పి కారణంగా ఆ వారంలో మాస్టర్ గారిని MIOT హాస్పటల్ కు స్కాన్ కోసం తీసుకెళ్ళారు. అదే సమయంలో ఆయన కుడిచెయ్యి సరిగ్గా పనిచేయట్లేదని గమనించారు. కానీ సరైన సమయంలో వైద్యసహాయం అందటం, మంచి చికిత్స జరగటంతో, వారి ఆరోగ్యం మీద మరీ ఎక్కువ భారం పడలేదు. ఇన్ఫెక్షన్ కూడా ఒక వారంలో నయమైంది, కుడి చెయ్యి కూడా క్రమేణా మామూలుకు రాసాగింది. కానీ ఆయన ఇన్ఫెక్షన్ కారణంగా, ఒకేసారి కాటేజిలో ఎక్కువ మంది ఉండకూడదని డాక్టర్లు స్పష్టం చేసారు.

కుడి చెయ్యి మామూలు స్థితికి రావటానికి మాస్టరు గారు కొన్ని





యూత్ సెమినార్‌లో పాల్గొన్నవారితో

ఈ సందర్భాలలో, చాలామటుకు మాస్టరు గారు నిశబ్దంగా కూర్చునేవారు. చుట్టూ ఉన్నవారు కూడా ఆ వాతావరణంలో లీనమైపోయేవారు. అప్పుడప్పుడు ఎవరైన ఏదైనా విషయాన్ని తీసుకొస్తే, దాని మీద సంభాషణ జరిగేది.

ఆదివారం నవంబర్ 23న, మాస్టర్ గారికి ఇంకొక ఇన్ఫెక్షన్ సోకిందని అనుమానించారు. కొన్ని పరీక్షలు జరిపిన తర్వాత మళ్ళీ ఆంటీబయాటిక్స్ మొదలుపెట్టారు. ఒళ్ళంతా తీవ్రమైన నొప్పులతో ఆయన అలా బాధపడుతుంటే, చూడటానికి చాలా కష్టంగా ఉండేది. వారు చాలా రోజులు మంచం మీదనే ఉన్నారు.

## యూత్ సెమినార్

సోమవారం మొదలైన యూత్ సెమినార్ అయిపోవ స్తూండటంతో, శుక్రవారం నవంబర్ 28వ తారీకు ఉదయం 10:15కి, మాస్టర్ గారు కాటేజి బయటకు వచ్చి, సెమినార్‌లో పాల్గొన్న వారందరితో కొంత సమయం గడిపారు. దేశం నలుమూలల నుండి సుమారు రెండొందలయాభైమంది ఆ సెమినార్ కు వచ్చారు. ప్రతిరోజూ ఉదయం 6:30 కి సో. కమలేష్ సత్సంగం నిర్వహించి, తర్వాత 9:00కి ప్రసంగించేవారు. కొన్ని గ్రూప్ డిస్కషన్లు, ఆసక్తికరమైన డాక్యుమెంటరీలు, సాయంత్రం పూట సినిమాలు ప్రదర్శించేవారు.

మాస్టర్ గారు బయట కూర్చునప్పుడు సెమినార్ కు వచ్చిన వారందర్నీ లోపలికి అనుమతించారు. అంతకు ముందు ఆదివారం, ఆ సెమినార్ గురించి తెలిసినప్పుడు మాస్టర్ గారు, "నేను, ‘catch them young’ (చిన్నతనంలోనే అలవర్చుకోవడం) అనే నానుడిని నమ్ముతాను," అన్నారు. వచ్చిన వారితో మాస్టర్ గారు ఎక్కువసేపు సంభాషించలేదు కానీ, ఒక సోదరుడికి ’దశ నియమాలను’ ప్రదర్శించటానికి అవకాశం ఇచ్చారు. మాస్టర్ గారు ఆ ప్రదర్శనను వింటూ, యువతతో సుమారు గంటన్నర సేపు సమయాన్ని గడిపారు.

వ్యాయామాలు చేసారు. జర్మనీ నుండి వచ్చిన ఒక సోదరి ఆయన చేతిని మర్దన చేయటం కూడా కొంత ఉపకరించింది. పెన్నును సున్నితంగా పట్టుకుని, మెల్లిగా రాస్తూ తన పేరును సంతకం చేయటం ప్రాక్టీస్ చేసుకున్నారు. త్వరలోనే ఫలితం కనిపించింది. తన రోజువారి పనులను చేసుకునేలా తయారుకావటానికి ఆయన చేస్తున్న కృషి, పట్టుదల అందర్ని ఉత్తేజపరిచాయి. డాక్టర్లు ఎప్పుడూ, "మాస్టర్ గారి విషయంలో, శరీరం కంటే మనస్సే ధృఢంగా ఉంటుంది" అంటూంటారు. నవంబర్ రెండోవారం చివరికల్లా, ఆయన ఎక్కువ ఇబ్బంది లేకుండా రాయగలిగేవారు. ఒక ప్రశిక్షకుడి సర్టిఫికెట్ ను కూడా సంతకం చేసారు.

రెండవ వారంలో మాస్టర్ ఆరోగ్యం నిర్దిష్టంగా మెరుగయ్యింది. ఒక సందర్భంలో వారు చురుకుగా ఉండి, తన పడకగది బయట కూర్చున్నారు. అక్కడే తనతో పాటు బ్రేక్‌ఫాస్ట్ చెయ్యమని మాస్టర్ కమలేష్ భాయిని కోరారు. మాస్టర్ శ్రద్దగా వార్తలు విన్నారు. వారు అలాగే ఒక గంటకి పైగా బయటే కూర్చున్నారు, కమలేష్ భాయి తన కంప్యూటర్‌లో స్వర్గీయ భీమ్‌సేన్ జోషి (భారతీయ సంగీత విద్వాంసుడు) గారి రెండు పాటల్ని మాస్టర్ కళ్ళు మూసుకొని లీనమై విన్నారు. ఈ సంగీతాన్ని ఆలకిస్తున్నప్పుడు అక్కడున్న ప్రతి ఒక్కరిపై మాస్టర్ పని చేయడాన్ని అందరూ అనుభూతి చెందారు. ముంబయిలోని ఒక విశ్వవిద్యాలయంలో డైరెక్టర్‌గా ఉన్న, మిషన్‌లో కొత్తగా చేరిన ఒక అభ్యాసీ సోదరి మాస్టర్ పక్కనే కూర్చుని ఉన్నారు. ఆ సోదరి తనని తాను మాస్టర్‌కి పరిచయం చేసుకొని కొద్దిసేపు వారితో మాట్లాడారు. తర్వాత వారు విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళారు. ఇలా మాస్టర్ అక్కడ మూడు గంటల పాటు గడిపారు.

**శుక్రవారం, నవంబర్ 21** కొత్తగా పెళ్ళైన ఒక జంట మాస్టర్ గారిని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన ఎండలో కూర్చోవటానికి బయటకు వచ్చారు. అభ్యాసీలు మెల్లిమెల్లిగా వస్తూండటంతో, గేట్లని తెరిచారు, అందరూ వచ్చి ఆయన దగ్గర కూర్చున్నారు.

## శనివారం, నవంబర్ ఇరవైతొమ్మిది: వార్తాంశం

గత రెండేళ్ళలో, C.A. చదువుతున్న అమ్మాయిల సంఖ్య 50 శాతం పెరిగిందని ఎవరో చదివితే విని, మాస్టర్ గారు సంతోషించారు. "నేను మన అమ్మాయిలకి, ’ఇది మీకు సురక్షితమైన ఉద్యోగ అవకాశం. దీంట్లో కుదిరిన వేళల్లో పనిచేసుకునే సౌలభ్యం ఉంటుంది, రాత్రి పనిచేయటం లాంటి ప్రమాదకరమైన పరిస్థితులు ఉండవు,’ అని చాలా యేళ్ళుగా చెబుతూ వస్తున్నాను," అన్నారు. ఆ తర్వాత, సంభాషణ జీవితం వైపుకు మళ్ళింది. అవసరాలసేవి ఏ విధంగా పెరుగుతున్నాయో వివరిస్తూ, ’మా కాలంలో, ఫ్రిడ్జ్ అంటే ఒకే సైజులో ఉండేది. ఇప్పుడు మీకు అంతకంతకూ పెద్ద ఫ్రిడ్జ్ లు వస్తున్నాయి. అందులో దాచుకునేదంతా మిగిలిపోయిన పిజ్జాలు, పాస్తాలు, ఇలాంటివే. అలాగే ఒక కారు ఉంటే, రెండవది కావాలనిపిస్తుంది. మనమంతా మన అవసరాలను వీలైనంత తక్కువకి పరిమితం చేసుకుంటే, సంతోషంగా, సంతృప్తిగా జీవించవచ్చని అనుకుంటున్నాను’, అన్నారు.

## డిసెంబరు 2014

## చివరి వారాలు

### ప్రిఫెక్టులకు గ్రూపు సిట్టింగులు:

డిసెంబరు 3,4 తేదీలలో మాష్టరు, 39 మంది నూతన ప్రిఫెక్టుల బ్యాచుకు చివరి గ్రూప్ సిట్టింగు ఇచ్చారు. సర్టిఫికేట్ల మీద సంతకం కూడా ఆయనే చేయగలిగారు. తర్వాత రోజులలో, సాధారణంగా, అల్పాహారం తర్వాత వెంటనే విశ్రాంతి తీసుకొని, మధ్యాహ్నం తర్వాత మాత్రమే లేచేవారు.



### మీ పనిని సక్రమంగా చేయండి:

ఒక రోజు ఒక సోదరి మాస్టర్ కాటేజికి వచ్చి, "మాస్టర్, మీరు చాలా బాధ పడుతున్నారు. దయచేసి మీబాధను పంచుకొనుటకు నాకు అనుమతినివ్వండి." అని అడిగింది. మాస్టర్ ప్రేమపూరితమైన చిరునవ్వుతో "అది అనుమతింపబడదు. దాన్ని అడుగరాదు". నాకోసం, నీవు నిజంగా ఏదైనా చేయాలనుకుంటే, నీ పనిని సక్రమంగా చెయ్యి. అదే నీవు చేయగల ఉత్తమమైనది."

### 880 వోల్ట్‌ల ప్రాణాహుతి:

అమెరికా నుండి వచ్చిన 83 ఏళ్ళ వయసున్న ఒక అభ్యాసి మాస్టరును చూడడానికి సుమారు 4గంటలు నిరీక్షించారు. చివరికి వారు మాస్టరును కలిసినప్పుడు, "మాస్టర్, ఒక సందర్భంలో మీరు సిట్టింగ్ ఇచ్చినప్పుడు 880 వోల్ట్‌లతో ప్రాణాహుతి నాలోనికి పంపబడినట్లుగా, నేను కుప్పకూలిపోయినట్లుగా అనిపించింది." దానికి మాస్టర్ నవ్వారు. ఆ సోదరుడు తన సంభాషణను కొనసాగిస్తూ " మీదగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరికి మీరు ప్రాణాహుతిని ఇస్తున్న దాన్ని చూసి నేను చలించి పోయాను." మాస్టర్ మళ్ళీ నవ్వారు. ఆ తర్వాత కొద్దిక్షణాలు అక్కడ నిశ్శబ్దం వ్యాపించింది. ఆ కొద్ది క్షణాలలో ఏమి జరిగిందో కేవలం మాస్టర్‌కే తెలుసు, కానీ ఆ గదిలో వున్న వారి కళ్ళు చెమర్చాయి.

### నిశ్శబ్ద సిట్టింగ్:

ఒక సాయంత్రం మాస్టర్ చాలా బాధతో ఉండి కళ్ళు మూసుకొని ఉన్నారు. అది వారు నిద్రపోతున్నారా అన్నట్లుగా వుంది. అకస్మాత్తుగా ఆయన,"దట్సాల్ " అన్నారు. దానికి మాస్టర్ "నేను సిట్టింగ్ ఇస్తూ వున్నాను" అని వివరించారు. ఆయన అనారోగ్యంతో వున్నప్పటికి, వారి పని కొనసాగుతూనే ఉంది.

### బుధవారం, డిసెంబరు 10

సో॥ కృష్ణ మాస్టర్ గురించి చాలా ఆందోళనచెంది, కాటేజీలోనే వుండాలని నిర్ణయించుకున్నారు. చాలా రోజుల తర్వాత, వారు బాగా వున్నట్లుగా కనిపించారు, తన గోల్ఫ్‌కార్ట్‌లో బయటికి రావడానికి కూడా నిశ్చయించుకున్నారు. కానీ ఆ మరుసటి రోజే మాస్టర్ మళ్ళీ అనారోగ్యం పాలైనారు.

### వినోదం:

క్రమం తప్పకుండా ప్రతి రోజూ సాయంత్రం చూసే సినిమాతోపాటు, వివిధ టి.వి. సీరియల్స్‌ను చూడడం కూడా కొనసాగించారు. "బుద్ధ " సీరియల్ చివరి భాగాలలో, ఆయన జీవితపు చివరి రోజులలో ఆయనకు తెలిసికూడ బుద్ధుడు విషాహారాన్ని తీసుకుంటాడు. ఇది చూస్తూవున్న అక్కడి వారిలో ఒకరు మాస్టర్‌తో "మీకు కూడా ఇదేవిధంగా గతంలో జరిగింది. అది మీకు తెలుసు, అయినప్పటికి మీరు దాన్ని తీసుకున్నారు." ఎందుకు అలాచేయాలి, అని అడిగితే "అది అలాగే జరుగుతుంది." అని మాస్టర్ జవాబిచ్చారు.

### మాస్టర్ నుండి సందేశం:

డిశంబరు 15న, రష్యా సెమినార్ ప్రారంభమైనది. మంచం మీదనుండే, మాస్టర్ ఈ క్రింది చిన్ని సందేశాన్ని వారికోసం రికార్డ్ చేశారు. దాన్ని ధ్యానమందిరంలో ప్రదర్శించారు. "ప్రియమైన సోదరీ సోదరులారా, మీ అందరితో వుండలేక పోయినందుకు నేను చింతిస్తున్నాను." అయితే మానసికంగా నేను మీతోనే వున్నాను. మీరు కూడా ఇదేభావ నతో వున్నారని నేను ఆశిస్తున్నాను. అన్నివేళలా అది ఇక్కడకావచ్చు లేక మీ రష్యాలో కావచ్చు లేక ఇతర దేశాలలో కావచ్చు, అది ఏమైనప్పటికీ, నేను మీతోనే వుంటానని చెబితే దాన్ని మీరు దయచేసి నమ్మండి. దూరం ఎలాంటి తేడాను కలిగించదు. మీ అందరికోసం నేను ప్రార్థిస్తాను, మీకు మేలు జరగాలని కోరుకుంటాను. మీ అందరికి ఆశీర్వాదములు."

### చివరిసారిగా కాటేజి బయటకు:

మాస్టర్ తన పడక మీదనుండి, వీల్ చెయిర్లోనికి, చివరి సారిగా కాటేజి బయటికి వచ్చుటకు అమెరికానుండి వచ్చిన ప్రత్యేకమైన పరికరం సాయపడింది. అల్పాహారం తర్వాత, వార్తా పత్రికను చదివిన తర్వాత ఒక పుస్తకాన్ని చదవమని చెప్పి, కళ్ళుమూసుకొని వింటూ కూర్చునేవారు.

మాస్టర్ ఎల్లప్పుడూ విపరీతంగా చదివేవారు. ఆ ఆసక్తిని వారు చివరి వరకు కొనసాగించినారు. దినపత్రికలతో పాటు ఒక పుస్తకాన్ని ఆయనకు చదివి వినిపించడాన్ని కూడా ఆయన యిష్టపడేవారు, మరీ ముఖ్యంగా వారికి నిద్ర రానప్పుడు. వారు చాలా శ్రద్ధగా వినేవారు, చదివేవారు పదాన్ని తప్పుగా పలికితే దాన్ని సరిచేసేవారు, ఆ తర్వాత కొంత సేపటికే ఆయన నిద్రపోయేవారు.

### చివరి రెండు రోజులు:

డిశంబరు 18 నుండి మాస్టర్ చాలా జబ్బుతో వున్నారు. ఎక్కువ సమయం నిద్రపోయేవారు. 20వ తేది, మధ్యాహ్నం మాస్టర్ పరిస్థితి నిలకడగా లేదు. శ్వాస తీసుకోవడం ఇబ్బందయ్యింది. ఆయన పరిస్థితి కుదుట పడడానికి వైద్యులు చాలా ప్రయత్నించినారు. ఎన్నో పై భవాలతో కూడిన ఒక శకానికి ముగింపు పలుకుతూ రాత్రి 9:45 కు మాస్టర్ మహాసమాధి పొందారు.

శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్



## భారత దేశపు యువత సదస్సు

**2014 నవంబరు 25 – 29**

దేశపు అన్ని ప్రాంతాలనుండి వచ్చిన సుమారు 260 మంది, "పవిత్రత గమ్యానికి చేరుస్తుంది" అన్న థీమ్‌పై నిర్వహించిన ఈ సదస్సుకు రెండు నెలల ముందు నుండే ఒక పద్ధతిప్రకారం సిద్ధం చేసి, అందులో పాల్గొనుటకు ఎంపిక చేశారు.

సదస్సు జరుగుతున్న సమయంలో ప్రతి రోజూ ఉదయం 6:30 గం॥ సత్సంగ్‌తో ప్రారంభమయ్యేది, దాన్ని కమలేష్ భాయి నిర్వహించేవారు. ఆ తర్వాత 9 గం॥ లకు ఒక ప్రసగం వుండేది. రోజంతా, మంచి ప్రసంగాలు, ఆత్మావలోకనం, నిశ్శబ్దాన్ని పాటించడం, సామూహిక చర్చలు మరియు వాలంటీర్ వర్కులతో కలగలసి వుండేది. కమలేష్ భాయి ప్రసంగంలోని కొన్ని ముఖ్యమైన అంశాలు క్రింద ఇవ్వబడినవి.

- సహజమార్గం దృష్ట్యా రాజయోగప్రభావం, మరియు అనంతంపైపు అన్న పుస్తకాలను యువత తప్పక చదవాలని సూచించారు.
- సునిశితత్వం యెక్క అర్థాన్ని వివరిస్తూ, " మన మనస్సు ఒక గర్జించే సముద్రం వలె వుంటే, దేనినీ గ్రహించలేం, చివరకు ఒక పెద్ద రాయిని పడవేసినా కూడా. అలా కాకుండా నిశ్చలమైన కొలను లాగ, అందులో ఒక చిన్న ఆకు పడినా అలలు కలిగే విధంగా వుండాలి అని సూచించారు.
- నిద్రా విధానాన్ని మార్చుకోవాలని నొక్కి చెబుతూ, ప్రతి రోజు తొందరగా నిద్రపోయి, తొందరగా లేవాలి. పూర్తిగా పరిణామం చెందుటలో ఈ చిన్న మార్పు కీలకమైనదవుతుందని ఆయన పదే పదేనొక్కిచెప్పినారు.
- చిన్న లక్ష్యాలను నిర్ధేశించుకొని, తద్వార అంతిమ లక్ష్యం పై దృష్టిని నిల్పండి.

ఆయనతో ప్రశ్నలు సమాధానాలు కార్యక్రమం కూడా జరిగింది. ప్రతిరోజు విస్పర్స్ కార్యక్రమం వుండేది. అందులో "పవిత్రత" అన్న అంశానికి సంబంధించిన వాటిని ఎంపిక చేసి, పాల్గొన్నవారికి ఇచ్చారు. మధ్యాహ్న వేళల్లో కమ్యునికేషన్ అంశంపై మీద కొన్ని కార్యక్రమాలు వుండేవి. హృదయాన్ని వుపయోగించండి. (ఎలిజబెత్ డెన్లీ) సహజమార్గపు జీవనవిధానం (పునిత్ లాల్‌భాయి) దశనియమాలు(రిషి రంజన్). సో॥ S.ప్రకాశ్ టీం బిల్డింగు కార్యక్రమాన్ని నిర్వహించినారు. అది చాలా వినోదంతో కూడినదై, కలసి పని చేయడం లోవున్న ముఖ్య పాఠాలను నేర్పింది. ఆరోగ్యపరమైన సమస్యలు వున్నప్పటికి, మాష్టరు కొంతసమయాన్ని వారితో గడిపారు, సాక్సోఫోన్ వాయించడం కూడా విన్నారు. సదస్సు ముగిసే సరికి ప్రతి ఒక్కరు సంతోషం మరియు తమ నిజమైన ఇంటి నుండి విడిపోవు చున్నామన్న విచారంతో వెళ్ళిపోయారు.

## ఆరవ ప్రిపెక్టులను తయారుచేయు బ్యాచ్

**28 నవంబరు నుండి డిశంబరు 7 వరకు**

ప్రిఫెక్ట్స్‌ని తయారు చేసే బ్యాచ్‌లలో అతి పెద్దదైన ఈ బ్యాచ్‌కి, దేశం నలుమూలల నుండి వచ్చిన 39 మంది ప్రిపెక్టు అభ్యర్థులు హాజరయ్యారు. తీరికలేని కార్యక్రమాలు వున్నప్పటికి, కమలేష్ భాయి అభ్యర్థులతో కొంతసమయం గడిపారు, రెండు ఉపన్యాసాలు ఇచ్చారు. వాటిలో వినయంతో, ప్రేమతో సేవచేయడంలోవున్న ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాల్గొన్న సభ్యులందరినీ, యువతకు మరియు ఉత్తర, తూర్పు ప్రాంతాల నుండి వచ్చిన వారిని ఉద్దేశించి కమలేష్ భాయి యిచ్చిన ప్రసంగాలలో పాల్గొనుటకు ఆహ్వానించినారు.

ఒక ప్రిఫెక్ట్ దృఢమైన అభ్యాసిగా ఎలా వుండాలి, ఆయనకు పనిముట్లుగ, ఆయన పనిలో పాలు పంచుకొనుటకు, ఒక ప్రిపెక్టు తన సాధన మీద, తన శీల నిర్మాణం మీద దృష్టిని కేంద్రీకరించవ లసిన అవసరమేమిటన్నదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. ఒక ఆధ్యాత్మిక ఆకాంక్ష పరునికి కావలసిన ముఖ్యమైన అంశాలు, తమ, తమ కేంద్రాలకు/ ఆశ్రమాలకు తమతో తీసుకొని పోవలసిన కీలకమైన విషయాల మీద చర్చతో ఆ కార్యక్రమం ముగిసింది.



## కార్య నిర్వాహకుల యాత్ర

**జాయింట్ సెక్రటరీ, జోన్ 2–C(తమిళ నాడు)(పడమర)**

ఈ యాత్రలో మన సంస్థ యొక్క బహిరంగ సమావేశాలు (open House meetings) నిర్వహించుట, అభ్యాసీల ఇండ్లలో సమావేశాలు, ప్రశిక్షకులతో సమావేశాలే, ప్రధాన ఉద్దేశాలు. ఎక్కువ సమయం అభ్యాసీలను కలవడానికి వారితో సంభాషణలకే కేటాయించారు. సో॥విశ్వనాథ రావు (జోనల్ ఇంచార్జ్) గారు ఈ యాత్రను స్వయంగా నిర్వహించి పర్యవేక్షించారు.

నవంబరు 8వ తేది సో॥ఎ.పి.దురై, ఎం.ఎం. ధనుమూర్తి, కాగుచ్చిలోని గిరి ఈశ్వర మెట్రిక్యులేషన్ స్కూల్లో జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసించారు. ఈ సందర్భంలో 12మంది పాఠశాల ఉద్యోగులు సహజమార్గ ధ్యాన పద్ధతిని ఆరంభించారు. మధ్యాహ్నం DSSC, వెల్లింగ్టన్‌లోని ఒక ఇంటిలో అభ్యాసీల సమావేశం, ఆ తర్వాత అరువంకాడు లో ఒక బహిరంగ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆరోజే చేరిన 12 మందితో సహా మొత్తం 26 మంది హాజరయ్యారు.

తర్వాత 9వ తేదీ ఊటీలో జరిగిన పూర్ణ దిన కార్యక్రమంలో 26 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సాధన ప్రక్రియపై స్పష్టమైన అవగాహన ఉండాలనీ, ఆధ్యాత్మికతలో లక్ష్య సాధన దిశగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్న అంశాలపై సో॥ఎ.పి.దురై మాట్లాడారు. ఆ తర్వాత అంతా ఒక అందమైన చిన్న పల్లెటూరు (తంగాడు) లోని ఒక సోదరుని ఇంట్లో సమావేశానికి వెళ్ళారు. ఈ సమావేశంలో నిత్యసాధన, సత్సంగాల నిర్వహణ, మొదలైన అంశాల గురించి వివరించడము జరిగింది. ఈ సమావేశానికి 9 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

10వ తేది ఊటీ కేంద్రంలో ఒక బహిరంగ సమావేశం జరిగింది. ఇందులో 15 మంది ఔత్సాహికులు, కొంత మంది అభ్యాసీలు (వీరు కొంతకాలం సాధన చేస్తూ మధ్యలో నిలిపి వేసిన వాళ్ళు) పాల్గొన్నారు. సో॥దురై సాధనా పద్ధతిని వివరిస్తూ ఆగి పోయిన సాధనా పద్ధతినెలాగైనా మళ్ళీ కొనసాగించాలని ఉద్బోధించారు. అదే రోజు మధ్యాహ్నం కోటగిరి లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో జరిగిన ఉద్యోగుల సమావేశంలో కూడా ఆయన ప్రసంగించారు. స్వామి వివేకానందుని రచనలలో కొన్ని సోదాహరణంగా ప్రస్తావిస్తూ, ఏ విధంగా ఆత్మ శరీరమనే పంజరంలో చిక్కుకొని ఉందో, ఏ విధంగా అది సంస్కారాల ప్రభావంతో క్రిందకు లాగబడుతున్నదో, ఏ విధంగా ఒక సమర్థ గురువు దానిని ఆ సంస్కారాల నుంచి విముక్తి చేసి దారి సుగమం చేసి ఆత్మను పురోగమింపజేస్తారు, ఇత్యాది విషయాల పై స్పష్టమైన వివరణ ఇచ్చారు.

అదే రోజు గ.5.30ని.లకు వారు కోయంబత్తూరు చేరుకుని సమన్వయ కార్యకర్తల (Co-Volunteers) సమావేశంలో పాల్గొన్నారు. కేంద్రంలో వివిధ కార్యకలాపాల నిర్వహణ, ఉప కేంద్రాల (sub-centres) ఏర్పాటు, ఆదివారం సత్సంగాల నిర్వహణకు అనువైన ప్రదేశాల ఎంపిక, ఇత్యాది విషయాలను సమగ్రంగా సమీక్షించారు.

11వ తేది దాదాపు రెండు గంటల పాటు కోయంబత్తూరు కేంద్ర ప్రశిక్షకుల సమావేశం జరిగింది. సో॥విశ్వనాధరావు ఇక్కడి నుంచి యాత్ర బృందంతో కలిశారు. గం.11.30ని.లకు సో॥దురై బృందం రామనాధపురం లోని ఎల్లో ట్రైన్ స్పెషల్ స్కూల్‌లో సమావేశమైన దాదాపు 30 మంది తల్లిదండ్రులతో సంబోధించారు. వారికి సహజమార్గ పద్ధతిని వివరించి ఈ సందర్భంగా వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. అదే రోజు సాయంత్రం పెరియనాయగన్ పాలయం లోని ఒక సోదరుని ఇంట్లో సమావేశమైన అభ్యాసీలను, సాధన చేస్తూ మధ్యలో నిలిపి వేసిన వాళ్ళను ఇంకొంత మంది అతిథులను, సంబోధించి, వారికి సహజమార్గ పద్ధతి గురించి సవివరంగా చెప్పారు. ఆ తర్వాత మెట్టుపాలయంలోని ఒక అభ్యాసి ఇంట్లో సమావేశమైన 10 మంది అతిథులకు సహజమార్గం గురించి చెప్పి వారి సందేహాలను నివృత్తి చేశారు.

12వ తేది కరుమదాంపట్టి వెళ్ళారు. అక్కడ కూడా ఒక బహిరంగ సభలో మాట్లాడిన తర్వాత అభ్యాసీలనుద్దేసించి వారి ప్రసంగం, ఆ తర్వాత సత్సంగం, మధ్యాహ్న భోజనంతో ఆనాటి ఉదయం కార్యక్రమాలు ముగిశాయి. ఆ తర్వాత శరవణంపట్టి వెళ్ళారు. అక్కడ నిర్వహించిన సత్సంగంలో 10 మంది పాల్గొన్నారు. అదేరోజు సాయంత్రానికి కోయంబత్తూరు చేరుకుని ఆర్.యస్.పురం హాలులో దాదాపు 170 మంది అభ్యాసీలు హాజరై ఉండగా వారితో ప్రశ్నోత్తరాల కార్యక్రమం తర్వాత సత్సంగం నిర్వహించారు. అక్కడ మిషన్ యొక్క గ్రంధాలయం కూడా ఉన్నది. అక్కడ రాత్రి భోజనంతో ఆరోజు కార్యక్రమాలు ముగిశాయి.

13వ తేదీ గోబిచెట్టిపాలయం లో 120 మంది అభ్యాసీలు హాజరైన ఇష్టాగోష్టి (Interactive) కార్యక్రమంలో కొంతమంది అభ్యాసీలు మాట్లాడగా, వారు ప్రశ్నోత్తరాలు, సందేహ నివృత్తి చేశారు. ఆ తర్వాత ఈరోడ్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో చుట్టు ప్రక్కల కేంద్రాలైన భవాని, పెరుందురై, గోబిచెట్టిపాలయం నుండి వచ్చిన అభ్యాసీలు దాదాపు 120 మంది పాల్గొన్నారు. 14వ తేది ఉదయం తిరుచెంగోడు కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నామక్కల్, రాశిపురం, కొమరపాలయం నుండి వచ్చిన దాదాపు 120 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం ఒక అభ్యాసి ఇంట్లో దాదాపుగా రెండు గంటలు జరిగిన ఒక కార్యక్రమం లో ఈరోడుకు చెందిన 160 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

15వ తేది ఉదయం చెట్టిపాలయం (పాత) ఆశ్రమంలో జరిగిన ప్రశిక్షకుల కార్యక్రమంలో 15 మంది పాల్గొనగా, అదేరోజు మధ్యాహ్నం NIFT-TEA వారు స్థాపించిన అధ్యయన సంస్థలో బహిరంగ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థకు చెందిన 60 మంది విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

16వ తేది D.J. పార్కులో రోజంతా జరిగిన ఒక కార్యక్రమంలో తిరుప్పూర్, ఆ చుట్టు పక్కల కేంద్రాలకు చెందిన అభ్యాసీలు దాదాపు 1050 మంది పాల్గొన్నారు. ఉదయం అల్పాహారం తర్వాత ఇష్టాగోష్ఠి, ఆ తర్వాత ఎంచుకొని మాట్లాడు (pick and talk), ఆ తర్వాత ప్రశ్నోత్తరాలతో ఆరోజు కార్యక్రమాలు ముగిశాయి.



శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

## క్రెస్ట్ డైరెక్టర్ యాత్ర

**పన్వేల్ ఆశ్రమం, ముంబయి**

సో॥మోహన్ దాస్ హెగ్డే, సంచాలకుడు (Director), క్రెస్ట్, బెంగుళూరు. నవంబరు 9వ తేది పన్వేల్ ఆశ్రమం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యాసీలతో మాట్లాడుతూ, దైనందిన సాధన, జీవితంలో ప్రతిరోజూ, అన్ని వేళలా అనుసరించ దగిన సహజమార్గ జీవితాదర్శాలు, లాలాజీ, బాబుజీ గార్ల ముఖ్యమైన బోధనలను గురించిన స్పష్టమైన వివరణలిచ్చారు.

**తిరుప్పూరు**

28వ తేది నవంబరు సో॥మోహన్ దాస్ హెగ్డే తిరుప్పూరు వచ్చారు. "తన స్వీయ స్థితిని తెలుసుకోవడము" అన్న అంశంపై ఒక కార్యక్రమాన్ని ప్రశిక్షకుల కోసం D.J. పార్కులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన 10 నిమిషాలు ప్రశిక్షకులందరినీ ధ్యానం చేయమని చెప్పి ఆ తర్వాత ధ్యానంలో వారు అనుభూతి చెందిన విషయాలన్నీ డైరీలో వ్రాయమన్నారు. క్రెస్ట్‌లో జరిగే వివిధ కార్యక్రమాలు గురించి వారు వివరించారు. అంతే గాక ధ్యానాన్ని మూడు విధాలు గా పరిశీలించి (observation) చెప్పవచ్చునన్నారు. 1.భంగిమ (Position) 2.స్థితి (Condition) 3.అనుభవం మరియు సామీప్యత (Experience and approach)

29వ తేది నవంబరు యువత కొరకు రెండు రోజుల ఆవాస (Residential) కార్యక్రమం, "సహజమార్గ సైనికులు" (Soldiers of Sahaj Marg) అన్న పేరిట నిర్వహించారు. చుట్టు పక్కల కేంద్రాల నుంచి దాదాపు 140 మంది యువ అభ్యాసీలు పాల్గొన్నారు. ఉదయం



తెల్లవారుజామున గం.4.30ని.లకు వ్యక్తిగత ధ్యానంతో మొదలై, ఆ పైన నడక, వ్యాయామం, ఆ తర్వాత గం.7.30ని.లకు సత్సంగ్, అల్పాహారం తర్వాత 'స్వచ్ఛంద సేవకుని గుణాలు', 'స్వచ్ఛంద సేవకుని పాత్ర', యువకులలో ఉండవలసిన స్ఫూర్తి', ఇత్యాది అంశాలపై అవగాహన పెంపొందించే చర్చలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వచ్ఛంద సేవకులకులకుండవలసిన లక్షణాలు, సంస్థలో వారి పాత్ర, అంకిత భావం, ఇత్యాది అంశాలపై చర్చలు జరిగాయి. సాయంత్రం చలన చిత్ర ప్రదర్శన, ఇష్టాగోష్టి చర్చలతో రాత్రి గం.9.30ని.లకు ఆ రోజు కార్యక్రమం ముగిసింది.

రెండవ రోజు, 'సాధనలోని సూక్ష్మాంశాలు', 'దశనియమాలను నేనెలా అనుసరిస్తున్నాను', 'సహజమార్గ జీవన సరళి', అన్న అంశాలపై ప్రధానంగా శిక్షణా తరగతులు నిర్వహించ బడ్డాయి. మధ్యాహ్నం చలన చిత్ర ప్రదర్శన జరిగింది. సాయంత్రం గం.6.00లకు కార్యక్రమం ముగిసింది. యువకులంతా తాము సహజమార్గ సైనికులవుతున్నామన్న దృఢ సంకల్పంతో వారిలో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయి.

## అభ్యాసీల మణప్పాకం సందర్శన

దాదాపు 323 మంది అభ్యాసీలు హుబ్బ్లీ, షోలాపూరు, కొల్హాపూరు కేంద్రాల నుంచి వచ్చి 3 రోజులు(డిసెంబరు10 నుంచి 12 వరకు) ఉన్నారు. వారి కోసం నిర్వహించిన అవగాహనా సదస్సులో వివిధ కార్యక్రమాల ద్వారా గురుదేవుల బోధనలు, 3Ms (Master, Mission, Method) గురుదేవులు, సంస్థ, సాధనా పద్ధతి, సందేహ నివృత్తికై ప్రశ్నోత్తరాలు, ప్రశిక్షకుల సమావేశం మొదలైన అంశాలన్నింటి పైన స్పష్టమైన అవగాహన కల్పించారు.



## నూతన ప్రచురణలు




హృదయవాణి 2001
(ఇంగ్లీషు)




సహజమార్గ సిద్ధాంతాలు vol–16
(ప్రేమ కానుక)
(ఇంగ్లీషు)




హృదయవాణి 2011
(తెలుగు)

## నూతన నియామకాలు

**కెప్టెన్ వినీత్ రాణావత్,**
జాయింట్ సెక్రటరీ, మరియు వర్కింగ్ కమిటీ సభ్యుడు

**శ్రీ శ్రీకుమార్ కేశవన్,**
సెంటర్ ఇన్ చార్జి, అళువా

**శ్రీ రవీంద్ర కుమార్ సిన్హా,**
ఆశ్రమం మేనేజర్, షాజహాన్‌పూరు ఆశ్రమం

శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

## యూ – కనెక్ట్ కార్యక్రమాలు

**సిబ్బంది (Faculty) శిక్షణా కార్యక్రమం, వార్ధా, మహరాష్ట్ర**




నవంబర్ 29,30 తేదీలలో వార్ధా ఆశ్రమంలో ఆ ప్రాంతపు యూ – కనెక్ట్ సిబ్బంది కోసం రెండురోజుల వృత్యంతర కార్యక్రమం మరియు మాదిరి సమావేశం నిర్వచించారు. నాగపూర్, చంద్రాపూర్, వార్ధా యవత్మల్ మరియు భండారా సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసులు ఇందులో పాల్గొన్నారు. ఆరుగురు శిక్షణ పొందిన యూ – కనెక్ట్ బోధక సభ్యులు ఈ మాదిరి సమావేశాన్ని హిందీలో, మరాఠీ లో నిర్వహించారు. వివిధ మానవ విలువలను మనసులో దృడంగా చొప్పించడానికి ఆటలు, తదితర కార్యక్రమాలతో దృష్టాంతముగా చూపారు.

## జైపూర్, రాజస్తాన్

నవంబర్16 ఆదివారం జోనల్ ఆశ్రమంలో తొలి యూ – కనెక్ట్ కార్యక్రమనీ లో మొదటి స్వీయాభివృద్ధి కార్యక్రమ (SDP) సభ్యులకు సన్మానం జరిగింది. ఆర్క్ పాయింట్ కన్సల్టెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ నుండి ఆరుగురు అభ్యాసకులను సన్మానించారు. సమావేశము యూ – కనెక్ట్ మిషన్ స్టేట్మెంటు ప్రదర్శనతో మొదలైంది. ఈ SDP ఆరు వారాలు వుంటుంది, 2014 జూలై 19న ముగుస్తుంది. పదిహేడు మంది వాలంటీర్లు, ఫాకల్టి, ఫెసిలిటేటర్ గా, కోఆర్డినేటర్ గా, IP నిపుణులు మొదలగు సమర్ధత సహాకారాన్ని అందించినారు. ఈ అభ్యాసకుల నుండి ఇద్దరు పరిచయాత్మక సిట్టింగులు తీసుకున్నారు. (7వ జోన్ కోఆర్డినేటర్ ), సో సందీప్ నాయర్ యూ కనెక్ట్ తదుపరి ప్రాజెక్టులో పాల్గొనవలసినది గా అభ్యాసులను ఆహ్వానించినారు. ఈ కార్యక్రముములో పాల్గొన్నవారు కుడా తమ అభిప్రాయాలను పంచుకొన్నారు. వారిలో కలిగిన మార్పును గమనించి, సమతుల్య జీవితం గడపడానికి వారు పొందిన నైపుణ్యాలమీద ప్రతిస్పందిచారు. రెండవ SDP కార్యక్రమము 29th నవంబర్ తేదిన జైపూర్ లో ప్రారంభించారు.

## చండీఘర్, పంజాబ్



SDP 12 వారాల సర్టిఫికేట్ కార్యక్రమ ప్రారంభోత్సవం పంజాబ్ యూనివర్సిటీ లో నవంబర్ 22 వ తేదిన జరిగింది.

ప్రారంభ ఉపన్యాసంలో వైస్ ఛాన్సలర్ ప్రొ. గ్రోవర్ ఈ ఉత్సవంలో తానూ ఒక భాగమయినందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేసారు, అది తనను ఆత్మ పరిశీలనకు ఎలా ప్రేరేపించినదో తెలిపారు ఆయన ప్రభావితుడై,ఈ కోర్సుకు బహుళ ప్రయోజనాలు వుండాలని, అది మూడువేల మంది విద్యార్థులకు చేరాలని నొక్కి చెప్పినారు. నిజానికి ఈ రోజుల్లో స్వీయాభి వృద్ధి అత్యవసరమైనందున విద్యార్థులందరూ ఈ కార్యక్రమములో పాల్గొనాలని చెప్పారు.

మన మిషను ప్రశిక్షకులు, చాలా మంది అభ్యాసులు ఈ ఉత్సవానికి హాజరు అయ్యారు. విశ్రాంత మేజర్ జనరల్ హర్భజన్ (జోన్ 10 – ZIC), జుగల్ కిషోర్ (యూ కనెక్ట్ రీజినల్ కోఆర్డినేటర్), మిషన్ తరపున చర్చల్లో పాలుగున్నారు.

## గ్వాలియర్, మధ్యప్రదేశ్

SDP కార్యక్రమము Oct 20వ తేదిన గ్వాలియర్ మాధవ్ శిక్షా మహా విద్యాలయ BEd కాలేజి విద్యార్థులకోసం ప్రారంభిచబడింది. జీవితంలో ఆకాక్షించదగ్గ విలువలను యువతకు పరిచయం చెయ్యడం, ఆధ్యాత్మిక లక్ష్యం, విలువలతో కూడిన ధార్మిక జీవితం మరియు దేశ భవితకు కృషి చేయడం – లక్ష్యంగా సమతుల్య జీవనాన్ని సాధించడం; ఈ కార్యక్రమ ఉదేశ్యం. ఈ సమావేశాలు వారానికి రెండు సార్లు, సోమవారం మరియు గురువారం నిర్వహించబడ్డాయి. 11వ సమావేశం లో కాలేజి ప్రిన్సిపాల్ తో సహా సుమారు 25 మంది విద్యార్థులు, నలుగురు ఫాకల్టీ సభ్యులు, యూ కనెక్ట్ జట్టు సభ్యులు గ్వాలియర్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఇప్పటివరకు 13 మంది విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ సహజ మార్గ సాధన ప్రారంభించారు. వారికి కాలేజిలో ప్రతీవారం సత్సంగ్ జరుపుకోవటానికి అనుమతి లభించినది.





శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్






## పిల్లల కార్యక్రమాలు

### 'ఉడాన్', ఢిల్లీ జోనల్ ఆశ్రమం

నవంబర్ 2వ తేదిన నిర్వహించబడిన ఒక పూర్ణదిన కార్యక్రమంలో సుమారు 131మంది పిల్లలు పాల్గొన్నారు. దీనిని యువ అభ్యాసుల జట్టు ప్రణాళిక చేసి, వ్యవస్థీకరించి, నిర్వహించారు. ఐదేళ్ళలోపు పిల్లలు మరియు వారి తల్లిదండ్రులతో పాటు, 'మాస్టర్ అంటున్నారు', ఆటల పోటీలు, హస్తకళలు, పాటలు పాడడం, నృత్యాలు చెయ్యడం, వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెద్దపిల్లలు పరుగు పందెలు, టగ్ –ఆఫ్–వార్ మొదలైన వాటిలో పాల్గొన్నారు. 'పనికిరానివాటి నుండి ఉత్తమమైనవి' తయారుచేయుటటం ఎలా అనే ఆటలో వారి సృజనాత్మకతను వ్యక్తపరిచారు.ఆ రోజు చివరి ఆటగా 'నిధి అన్వేషణ' (Treasure Hunt) ఆడారు. ప్రకృతి, పరిసరాల పట్ల ప్రేమను వారిలో పెంచుటకు ప్రోత్సాహకరంగా మొక్కలను వారికి బహూకరించారు. చివరిలో ఒక సోదరుడు జీవితంలో 'క్రమశిక్షణ ఆవశ్యకత' గురించి పిల్లలతో మాట్లాడారు. తరువాత ఒక సోదరి మిషన్ గురించి, దాని లక్ష్యం గురించి, పిల్లలు తమకుతామే ఎలా మెరుగు పడి సంపూర్ణత వైపుకు అభివృద్ధి చెంది మంచి మానవులుగా అవుతారో వివరించారు.

### మొరాదాబాద్, ఉత్తరప్రదేశ్



డిసెంబర్ 7వ తేదిన 'మాస్టర్‌కి కృతజ్ఞతలు' అను అంశం పై ఏర్పాటు చేసిన గ్రీటింగ్ కార్డు పోటీలో 25మంది పిల్లలు పాల్గొన్నారు. అందమైన కార్డులు పరస్పర సహకారంతో తయారు చేయుటలో ఉత్సాహం, టీం వర్క్, వారి లో ఉన్న ఐక్యతను స్పష్టంగా తెలియజేస్తుంది. వారి ప్రయత్నాన్ని మెచ్చు కోవడానికి మరియు ప్రేమకు గుర్తుగా వారికి వయస్సుల వారిగా బహుమతులు అందజేసారు.

### గోవా

నవంబర్ 16వ తేదిన చిత్ర లేఖనం మరియు గ్రీటింగ్ కార్డు తయారి పోటీలను అభ్యాసులు, వారి స్నేహితుల పిల్లల కోసం నిర్వహించారు. పిల్లలకు స్నాక్స్ ఇచ్చారు. ఆశ్రమంలో ఆడుకోవడం వారికి ఆనందాన్నిచ్చింది. మాస్టర్ గారు ఉపన్యసిస్తున్న వీడియోను చూసారు.

### బెంగుళూరు, కర్ణాటక

UN ప్రపంచబాలల దినోత్సవాన్ని నవంబర్ 23వ తేదిన బనశంకరీ ఆశ్రమంలో పూర్ణ దిన కార్యక్రమంగా జరుపుకున్నారు. ఉదయపు సత్సంగం జరిగేటప్పుడు పిల్లలు సాధన చేస్తున్న పాటలతో, నాటికలతో ఆశ్రమంలో ఉత్సాహం తో సందడిగా వుంది.

'పేరెంట్ హుడ్' DVD నుండి మాస్టర్ గారి ఉపన్యాసం చిన్నచిన్న భాగాలుగా చూపారు, చిల్డ్రన్ సెంటర్ లో నిర్వహించే కార్యక్రమాల్ని ఒక లఘుచిత్రాం ద్వారా ధ్యానం తర్వాత అభ్యాసులందరికి చూపారు. అభ్యాసులను తమ బాల్యం వైపుకు తీసుకెళ్ళడం ఈ కార్యక్రమం ఉద్దేశం. వారు ఒక ఆట ఆడారు, తరువాత గ్రూపులుగా విభజించబడ్డారు.పిల్లలమీద మాస్టర్ గారు చెప్పిన సూక్తులను వారికి ఇచ్చారు. వారు ఆ సూక్తిని చదివి, ప్రతిస్పందించి, చర్చించి ఒక పద్యరూపంలో, నాటిక రూపంలో లేదా కొలాజ్ రూపంలో ప్రదర్శించారు.

ఆరేళ్ళకంటే చిన్నపిల్లలు అత్యంత ప్రేమతో ఒక అభినయ గీతాన్ని ప్రదర్శించారు. ఆరు నుండి తొమ్మిదేళ్ళ మధ్య పిల్లలు ఒక పాట మరియు ఒక చిన్న నాటికను ప్రదర్శించారు. అభ్యాసీ గ్రూపుల ప్రదర్శన తరువాత తొమ్మిదేళ్ళకంటే ఎక్కువ వయస్సున్న పిల్లలు ఒక సామూహిక గేయమాలఆలపించి, ఒక నాటికను ప్రదర్శించారు.వారు ఆ నాటికను ఉదయం నుండి సాధన చేసినప్పటికీ, ఆత్మవిశ్వాసంతో అందంగా నటించగలిగారు. ఆ ప్రదర్శనకు తల్లిదండ్రులు అందరు ఉద్వేగభరితులై ఆనందించారు.



శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్





## ఉత్తరప్రదేశ్ ప్రశిక్షకుల సెమినార్

**షాజహాన్‌పూర్**

2014 వ సంవత్సరం నవంబర్ 12వ తేది నుండి 16వ తేది వరకు నిర్వహించబడిన ఐదురోజుల సెమినార్‌కు ఉత్తరప్రదేశ్ నుండి 150 మంది ప్రశిక్షకులు హాజరయ్యారు. అణకువ అంటే తనను తాను అతి చిన్నవాడిగా, సామాన్యునిగా భావించి, మరియు పరిపూర్ణ అమాయకత్వ స్థితి – అనే విషయంపై ఈ సెమినార్ దృష్టి కేంద్రీకరించబడింది. దశ నియమాలలోని రెండవ నియమం, పదవ నియమాన్ని, ఆచరిస్తూ, దృఢ చిత్తంతో సాధన చేస్తే ఈ అణకువ అనే స్థితిని అనుభూతి చెందగలం, మరియు దాన్ని సిద్ధింపజేసుకోగలం.

మన ప్రవర్తనా తీరు మరియు సౌశీల్య నిర్మాణం పట్ల ఎరుక కలిగి ఉండవలసిన అవసరాన్ని అందరూ అర్థం చేసుకున్నారు, సెమినార్ ముగిసే సరికి, ప్రార్థనా స్థితిలో మనల్ని మనం పరిశీలించుకొని, సరిదిద్దుకోవడాన్ని అందరూ అర్థం చేసుకున్నారు. అక్కడ మాస్టర్‌గారు సృష్టించిన ఆధ్యాత్మిక స్థితి అన్నింటికంటే ఉత్తమమైనది, ముఖ్యమైనది. పాల్గొన్నవారందరూ వినయంతో కూడిన గాఢమైన అనుభూతిచెందారు.

## 'విస్పర్స్' కార్యక్రమం

**హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రాంతంనుండి విచ్చేసిన వంద మంది అభ్యాసీలకు కన్హా శాంతివనం ఆశ్రమంలో, 2014 సంవత్సరం డిసెంబర్ 5వ తేది నుండి 7వ తేది వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విస్పర్స్ చదవవలసిన అవసరం, వాటిపట్ల లోతైన అవగాహన మరియు భక్తితో కూడిన కృతజ్ఞతా భావం పెంపొందింపజేయడం, దీనిని సాధనలో ఒక భాగంగా చేసుకోవలసిన అవసరం మొదలగు వాటిని తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. దీనిలో పాల్గొన్న వారికి, ఆదివారపు సత్సంగాలలో మరియు ఇతర ఆధ్యాత్మిక సమ్మేళనాల్లో, విస్పర్స్ చదివే పద్ధతి యొక్క అవ గాహన కలిగించడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

సేవ గురించి మరియు మాస్టర్‌గారి గురించి, విస్పర్స్ ప్రాముఖ్యత, విస్పర్స్ చదవడానికి మనలను మనం ఏ విధంగా సిద్ధం చేసుకుని, దానిని సమీపించాలి, అనే అనుబంధ విషయాలు, ఈ కార్యక్రమంలో పొందుపరిచారు. సందేశాలను ఇంగ్లీషులోను మరియు తెలుగులోను చదివారు. వీటి భావంపై ధ్యానం చేయడానికి అభ్యాసీలకు కొంత సమయాన్ని కేటయించారు. వీటన్నిటిని ఈ మూడు రోజులు, ఎంపిక చేసిన కొన్ని విషయాలపై బాబూజీగారి, మాస్టరుగారి మరియు సోదరుడు కమలేష్‌గారి ప్రసంగాలను, వీడియోలను ప్రదర్శించారు.

వారి వారి కేంద్రాలలో ఈ కార్యక్రమాలను, ఏవిధంగా నిర్వహించాలో, అనే విషయాన్ని కార్యక్రమ నిర్వాహకులు సవివరంగా వివరించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం ఇదే మొదటిసారి. నిబద్ధత కలిగిన స్వచ్ఛంద సేవాబృందం, అన్నిటినీ సక్రమంగా జరిగేటట్లు చూడగలిగారు. సమావేశ ప్రదేశములోని ప్రశాంత స్థితిని, పరవశతను, అందులో పాల్గొన్న వారందరూ అనుభూతి చెందారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆ ప్రదేశం సరియైనదని భావించారు.

## దశ నియమాలపై అధ్యయన సదస్సు

**ఇండోర్, మధ్యప్రదేశ్**

2014, డిసెంబర్ 12వ తేది నుండి 14వ తేది వరకు ఒక్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. దానికి ఇండోర్ నుండి మరియు పరిసరకేంద్రాలనుండి వచ్చిన నలభై ఒక్క అభ్యాసీలు హాజరైనారు. అది 12వ తేదీన సత్సంగ్‌తో ప్రారంభమయ్యింది. నియమము వెనుక వున్న తత్వజ్ఞానము పైన మరియు దశ నియమాలపై వ్యాఖ్యానములో బాబూజీగారు చెప్పినట్లు లక్ష్యాన్ని చేరడానికి అభ్యాసీలకు అది ఏవిధంగా సహాయపడుతుంది అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించి ప్రతి నియమంపై చర్చించడం జరిగింది. నియమాన్ని ప్రత్యక్షంగా ఆచరించడంలో ఎదురయ్యే ఇబ్బందులు వాటికి పరిష్కారాలు మొదలగు వాటన్నిటిని ఈ కార్యక్రమంలో పొందుపరచినారు.

కార్యక్రమం నడుస్తున్నకొద్దీ సదస్యులు అందులో పరిపూర్ణంగా లీనమైపోయారు, వారి అవగాహనను లోతుగా తీసుకొని పోవడం మరియు నియమాలను పాటించడం పట్ల వారి హృదయాలలో స్ఫూర్తిని నింపడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు, ఒక నెల ముందునుంచే మొదలయ్యాయి. ఒక్కో నియమం గురించి విషయ సేకరణ, దానిని దృశ్య, శ్రవణ రీత్యా చూపడం, ఇద్దరేసి అభ్యాసీలు నిర్వహించారు, ప్రజంటేషన్స్ తర్వాత గ్రూప్ డిస్కషన్స్ జరిగేవి.





## తెలుగు పబ్లికేషన్ వర్క్‌షాప్

**హైదరాబాదు**

నవంబర్ 29, 30 తేదీలలో వివిధ ప్రచురణ, అనువాద అవసరాలకి ప్రస్తుతం ఉన్న టీమ్‌ను విస్తరించి, కొత్త టీమ్‌ను తయారు చేసేందుకు తూముకుంట ఆశ్రమంలో, వందమంది అభ్యాసీలతో, ఒక అధ్యయన సదస్సు నిర్వహించడమైనది.

మొదటిరోజు ముగింపు సమయానికి పుస్తక అనువాదం, సహజమార్గ పత్రిక, ఎఖోస్ న్యూస్‌లెటర్, సబ్ టైటిల్లింగ్, పలువిధములైన ఇతర పనులు, గోల్డ్ కాపీ, సాంకేతిక పరమైన, ఆడియో బుక్స్, వ్యూహ రచన – అవరమైన వసతులు సమకూర్చుకోవడం మరియు అమ్మకాల పెంపు మొదలగువాటి కొరకు జట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జట్టులో ఇద్దరు అనుసంధానకర్తలు, అనువాదకులు, పునరుద్ధారకులు, తప్పొప్పులు సరిచేయువారు మరియు సాంకేతిక పనివారు వుంటారు. రెండవరోజు ప్రతి జట్టువారు తమలో తాము ఒకరి అభిప్రాయాలను ఒకరు పంచుకొని, రాబోవు మాసానికి వారు చేయబోయే కార్యక్రమ ప్రణాళికను తయారుచేశారు. ఏర్పాటైన ప్రతి జట్టు వారికి శిక్షణా సదస్సులు కూడా వుంటాయి.

వారందరు ఒకరితో ఒకరు అనుసంధానం చేసుకోవడానికి ఒక ఎలక్ట్రానిక్ అభిప్రాయ వేదికను(ణనీనీణదం ణఫనీబీఎబ) ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ అందరు ఈ పనికి సంబంధించిన పలు విషయాలపై చర్చించుకోవచ్చు, ప్రశ్నలకు సమాధానాలు పొందవచ్చు, అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకోవచ్చు; అందరూ ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు పని పట్ల లోతైన అవగాహనతో మరియు ఈ ప్రయత్నంలో భాగస్వాములవడానికి అత్యంత ఉత్సాహ భరితులై తిరిగి వెళ్ళారు.

## ప్రాంతీయ సమావేశాలు

**కొల్హాపూర్, మహరాష్ట్ర**

కొల్హాపూర్ వారు తొలిసారిగా కొల్హాపూర్, సతారా, కారద్, మిరజ్, కుర్‌లాప్, రత్నగిరి, సనంత్‌వాడి మరియు సాంగ్లీ నుండి వచ్చిన 200 అభ్యాసీలకు మరియు 25 మంది పిల్లలకొరకు ఒక ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహించారు. సత్సంగ్ తరువాత సోదరుడు సుభాష్‌వైద్య (జి.ఎ.అ. ఓ.ఊ–5ం) గారు అక్కడ సమావేశమైన వారినుద్దేశించి ప్రసంగించారు. దగ్గరలో వున్న కేంద్రాలన్నీ తమ తమ ప్రశిక్షకుల ద్వారా సమావేశానికి ప్రాతినిధ్యాన్ని వహించాయి, ప్రతి ఒక్కరూ వారికిచ్చిన విషయం గురించి మాట్లాడారు.

ప్రసంగాలన్నీ బాగా రూపొందించబడి, స్ఫూర్తినిచ్చేవిగా ఉన్నాయి. సాధన యొక్క వివిధ విషయాలపై ఒక కొత్త అవగహనను కలిగించాయి. కొత్తగా చేరిన అభ్యాసీలు, సహజమార్గ సాధనను అవగాహన చేసుకోవడానికి, ఇవి బాగా దోహదపడ్డాయి.

## తంజావూరు, తమిళనాడు

తంజావూరు కేంద్రపు 64 మంది అభ్యాసీలు మరియు 16 మంది సంధాన కర్తలకు, తంజావూరులోని జెన్‌బాగపురం ఆశ్రమంలో నవంబర్ 29–30, 2014 తేదీల్లో సహజమార్గ సాధన మరియు సహజమార్గములో అభ్యాసీ పాత్ర గురించి రెండు రోజుల రెసిడెన్సియల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సహజమార్గ సాధన, శీల నిర్మాణం, ఎసోటెరిక్ చిహ్నం మరిము సహజమార్గ జీవన విధానాన్ని ప్రత్యక్షంగా అమలు పరచడం, తదితర విషయాల గురించి ఈ కార్యక్రమం అవగాహనను కలిగించింది.

ఈ కార్యక్రమం, సత్సంగ్ మరియు సహజమార్గ సాధన ప్రాముఖ్యత, తనపై తాను నిర్వహించుకోవలసిన, అభ్యాసీ భాధ్యతలు, సమతుల్య మానసిక స్థితిని సాధించడానికి అనుసరించవలసిన పద్ధతులు తదితర పరిచయ ప్రసంగాలతో ప్రారంభమైంది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, శిక్షణా సమాచార సామాగ్రి, సహజమార్గ సంపూర్ణ సాధనకు సంబంధించిన చిన్న పుస్తకం, సాధన విషయాలను వివరించే ఒక రెండు పుస్తకాలు ఇవ్వబడ్డాయి. ప్రతి సంధానకర్తకు ఐదుగురితో కూడిన ఒక సమూహాన్ని కేటాయించబడింది. కార్యక్రమం చివరిదాకా వారంతా ప్రతి విషయంపై క్షుణ్ణంగా చర్చించుకొన్నారు. సమూహములోని వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడ్డాయి, సంధానకర్తలను కూడా చర్చలో భాగస్వాములను చేసారు. సాధనకు సంబంధించిన మాస్టర్ ప్రసంగాల డివిడి లను తెరపై ప్రదర్శించారు. పాల్గొన్న వారి నుండి అభిప్రాయ సేకరణ మరియు సత్సంగ్‌తో ఈ కార్యక్రమం ముగిసింది.



శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

## వార్తలు – టూకీగా

### హుబ్లి, ఉత్తర కర్ణాటక

డిసెంబర్ 14వ తారీఖున "తల్లిదండ్రుల పెంపకం మరియు సంబంధవలు" అనే కార్యక్రమం నిర్వహించబడినది. హుబ్లి, కల్లూర్, ధర్వాడ్, నవ్‌నగర్ మరియు కడ్పట్టి కేంద్రాలనుండి సుమారు 70 మంది అభ్యాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


హుబ్లి

### ఆశ్రమ సందర్శన, తమిళనాడు

అక్టోబర్ 19వ తారీఖున, కరుమాథంపట్టి నుండి 14 మంది అభ్యాసులు కూనూర్ మరియు ఊటీ ఆశ్రమాలను సందర్శించారు. వారందరూ సత్సంగ్‌లో పాల్గొని, దైనందిన సాధనను మరియు మాస్టర్‌గారి పట్ల ప్రేమను ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై తమ అభిప్రాయములను పంచుకొన్నారు. కూనూర్ మరియు ఊటీ అభ్యాసులు చూపించిన భాతృత్వం, ఆతిథ్యం అందరి మనస్సులకు హత్తుకుంది.


ఊటీ


గోల గోకర్‌నాథ్

### గోల గోకర్‌నాథ్, ఉత్తర ప్రదేశ్

పురుషోత్తం బాల విద్యా మందిర్ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణా వర్క్ షాప్ నిర్వహించబడినది. నేతాజీ సుభాష్ చంద్ర బోస్, పురుషోత్తం బాల విద్యా మందిర్ పాఠశాలలనుండి 23 మంది ఉపాధ్యాయులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు.

### వేలూర్, తమిళనాడు

నవంబర్ 8, 9 తారీఖులలో వేలూర్ వడివిరంచిపురం ఆశ్రమములో 'నిరంతర స్మరణ' అనే అంశముపై 2 రోజుల కార్యక్రమము నిర్వహించబడినది. చుట్టుప్రక్కల ఆశ్రమాలనుండి సుమారు 24 మంది అభ్యాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


వేలూర్



వదోదర

### వదోదర, గుజరాత్

"విలువలు మరియు నాయకత్వ లక్షణములు" అనే అంశముపై, అల్కాపురి లోని బరోడా హై స్కూల్‌లో సీనియర్ సెకండరీ తరగతుల విద్యార్థులకు ఒక కార్యక్రమము నిర్వహించబడినది. తమ ఆత్మస్థైర్యాన్ని పెంచి, తమ పట్ల తమకు గౌరవభావం కలిగేలా చేసిన ఈ పరస్పర చర్చా సమావేశాన్ని (interactive session) విద్యార్థులందరూ ఆస్వాదించారు.

## గ్రౌండింగ్ ఇన్ ప్రాక్టీస్ ( ఉఫనీబీనిటతినిణ తిని ఎఫజీఇబితిఇం ) – శిక్షణా కార్యక్రమాలు

భారత దేశములో వివిధ కేంద్రాలలో నిర్వహించిన GITP కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఇక్కడ చూడవచ్చు.


జోధ్‌పూర్


సిరిసి


పాటియాలా


సిరోహి


గోవా


పాలక్కాడ్

శ్రీ రామచంద్ర మిషన్ ఎఖోస్ ఇండియా న్యూస్ లెటర్

# సత్తుపల్లి ఆశ్రమం, తెలంగాణ

## కాంతి కేంద్రము





సత్తుపల్లి పట్టణం తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉంది. ఖమ్మంను జిల్లా ముఖ్య పట్టణం, విజయవాడకు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. విజయవాడ, వరంగల్ లకు మధ్యలో ఉన్న ఖమ్మం రైల్వే స్టేషనే సత్తుపల్లి పట్టణానికి అన్నింటికన్నా దగ్గరగా ఉన్న రైల్వే స్టేషన్.

1980–1990 సంవత్సరములలో సుమారు 10 మంది అభ్యాసులు సహజ మార్గ సాధనను చేస్తూండేవారు. 1990 వ సంవత్సరములో ప్రిఫెక్ట్ సోదరులు పి. సూర్య భాస్కరంగారు, ఖమ్మం జిల్లాలోని బెల్లంపల్లి నుండి కొత్తగూడెంకు బదిలీ అయ్యారు. ఆయన సత్తుపల్లి లో అభ్యాసులను కలుసుకోవడానికి, సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించేవారు. ఆయన తరచుగా అలా సందర్శించడం వలన 1997–98 లలో అభ్యాసుల సంఖ్య10 నుండి 20 కు చేరుకొంది.

ఆశ్రమ నిర్మాణం కోసం, ఖమ్మం–రాజమండ్రి ప్రధాన రహదారి ప్రక్కగా, నగరం నడిబొడ్డులో, 278 చదరపు గజముల స్థలాన్ని ఒక అభ్యాసి సోదరుడు విరాళం ఇచ్చారు. ఫిబ్రవరి 26, 1992 వ తారీఖున ఈ స్థలం శ్రీ రామచంద్ర మిషన్ పేరున రిజిస్టర్ చేయబడింది. అభ్యాసుల, గ్రామ ప్రజల ఉదార విరాళాలతో, 1998 వ సంవత్సములో, ఖీఅఆ స్లాబ్‌తో ఆశ్రమనిర్మాణం పూర్తయింది. ధ్యాన మందిరము 545 చదరపు అడుగులు, వంటశాల 200 చదరపు అడుగుల వైశాల్యములతో, మొత్తం 2502 చదరపు అడుగుల వైశాల్యము గల కట్టడమిది. ఆశ్రమ గ్రంధాలయంలో కంప్యూటర్, ప్రింటర్ మరియు ఇంటర్నెట్ సదుపాయాలున్నాయి. జూన్ 27, 1994 వ తారీఖున సోదరులు ఁ.ం. పారనాథ్ గారు ఆశ్రమాన్ని ప్రారంభించారు. వంట సామగ్రి నిల్వ చేయుటకు మరియు భోజనము చేయుటకు వీలుగా, టెర్రస్ మీద 2 అదనపు గదులను, 1 హాలును 2011 వ సంవత్సరంలో నిర్మించారు. ఇది ఫిబ్రవరి 2, 2011 వ తారీఖున ప్రారంభించబడింది.

ఆశ్రమం ఉన్న వీధిలోనే నివసిస్తున్న సుమారు 40 మంది అభ్యాసులు ప్రతీ రోజు 5 – 6 a.m., 9 – 10 a.m., మరియు 5 – 6 p.m. లకు సత్సంగములలో పాల్గొనడానికి ఆశ్రమంలో కలుసుకొంటారు. ప్రతి రోజు 11 a.m – 1.00 p.m. వరకు విస్పర్స్ సందేశములు, పుస్తక పఠనం చేస్తారు.

పూర్ణదిన కార్యక్రమాలు నిర్వహించుటకు, వ్యక్తిగత సిట్టింగ్స్ ఇచ్చుటకు ఖమ్మం, కొత్తగూడెం సెంటర్స్‌నుండి ప్రిఫెక్ట్‌లు ఈ ఆశ్రమానికి వస్తుంటారు.

ప్రస్తుతం అభ్యాసుల సంఖ్య 80 కంటే ఎక్కువే. 2013 ఆగస్ట్, సెప్టెంబర్ నెలలో సత్తుపల్లి ఆశ్రమంలో నిర్వహించిన G.I.T.P కార్యక్రమములో క్రొత్తగా చేరిన అభ్యాసులతో సహా, అభ్యాసులందరూ పాల్గొన్నారు.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2015 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.